REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 21-4-61

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 16

# రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ పదవీవిరమణ: జీవితశేషం సర్వోదయోద్యమాని కంకితం:



కొద్ది మాసాలలో తాను పదవీవిరమణ చేసి, జీవితశేషాన్ని సర్వోదయ వుద్యమానికి అంకితం చేయదలచినట్లు, 20 తేదిన ప. గోదావరిజిల్లా ఉంగుటూరులో జరుగుతున్న సర్వోదయ సమ్మేళనంలో వుపన్యసిస్తూ భారతరాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ అన్నారు. కాంగ్రెస్‌వాదుల వివాదాలను, పారిశ్రామిక కేంద్రీకరణమున్నగువాటినిగూడా వారువిమర్శించారు.

## హైదరాబాదు లేఖ

## ★ రాజధానిలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి
## ★ ప్రధాని తీర్పును కాదని సమస్యను ముఖ్యమంత్రి తిరగదోడడం అసంభవం
## ★ ఎన్నికసంఘం సభ్యత్వంపై అందరిదృష్టిలగ్నం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయాలలో నూతన చాణుక్యరంగం ప్రారంభమైంది. జాతీయనాయకుడు శ్రీ నెహ్రూజీ మంత్రివర్గ విస్తరణను మూలకు నెట్టివేయటం, మాకు మేలంటే మాకుమేలని, కాంగ్రెసు శాసనసభా పక్షంలోని ఉభయ వర్గాలవారూ అంటున్నారు. అంటే, ఇరువర్గాలలో ఎవరోఒకరు "క్రిందపడ్డా గెలుపువారిదే" అనే బాటకు క్రిందకు వస్తారన్నమాటే. ఎవరివర్గీయులు ఆనే విషయం బయటపడకుండా వుండేందుకే "నూతన చాణుక్యరంగం" ప్రారంభమైంది.

శ్రీ కృష్ణప్ప రాయబారం విఫలమైన తర్వాత ఢిల్లీ నాయకులుగూడా ఉభయ వర్గాలమధ్య పొత్తు కుదిర్చేందుకు, ధ్యానం లగ్నంచేసి పరిష్కారమార్గం అన్వేషించలేదనే అనవలసి వుంటుంది. తన సహజ ధోరణిలో "మంత్రివర్గ విస్తరణ"కు ప్రధాని నెహ్రూజీ ముఖ్యత ప్రకటించారే గాని అంతకు మించి విషయాలను, రాష్ట్ర రాజకీయ వ్యవహారాలను వారు తరచి మధించలేదు. దీనికి కారణంకూడా లేకపోలేదు. ఏ వర్గంవారికా వర్గంవారు, తమ వర్గ ప్రయోజనాల దృష్ట్యా ఆలోచించి, తేర్చాకు అంతరంగిక కారణాల కతన, మంత్రివర్గవిస్తరణను ప్రతిఘటించారు. శ్రీ నెహ్రూజీ తమ ప్రాతిపదికను మరోసారి స్పష్టంగా ప్రకటించడానికి యిదోక బాహ్య కారణంగూడా. బాహ్య కారణం అన్నాంగదా అని శ్రీ నెహ్రూజీ ప్రాతిపదికను "అంతర్గత కారణాల" అన్వేషణకు దిగటం అద్దంలో చంద్రుని చేపట్టినట్లే కాగలదు. ఏనా ఉభయ వర్గాలవారు యిక్కడనుంచి బయలుదేరుతున్నారు రాజకీయ చాణుక్య రంగంలోకి తమతమ చతురంగ బలాదులతో.

మంత్రివర్గ విస్తరణను ప్రతిఘటిస్తూ శ్రీ నెహ్రూజీ వద్దనుంచి కాబువచ్చిందనే విషయాన్నయినా పత్రికలవారికి బయటపెట్టకుండా ముఖ్యమంత్రి మౌనం వహించటం; యీ విషయాన్ని కొన్నాళ్లపాటు గోప్యంగా వుంచమని ఆర్థికమంత్రిని వైశాఖమేళా సభాసందర్భమున అభ్యర్థించటం చూస్తే "ఇందులో ఏదో ఉన్నది" అనిపించక తప్పదు. తగినట్లుగానే ఆర్థికమంత్రి వర్గీయులు ఆ విషయాన్ని లోకానికి వెల్లడించుటకు తొగిరపడిన మాటా వాస్తవమే. ఈ ఎత్తు, ప్రతియెత్తుల అంతర్యం కాలక్రమేణా తెలియగలదు.

సరిగ్గా యీస్థితిలో బాణం సంధించాడు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి. ఒకవిధంగా ఫ్రంటు శంఖారావం పూరించారనే అనిపిస్తుంది. 16 తేది అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు నగరానికి రానున్న సమయంలో, శ్రీకృష్ణరాయబార వైఫల్య పూర్వాపరాలన్నింటిని స్వకీయంగా వివరిస్తూ ఒక సుదీర్ఘమైన ప్రకటన గావించారు.

ఆ ప్రకటనలోని ముఖ్యాంశాలు; అంతర్యాలు:

(1) రాజీరాజీ అంటూ రొట్టెదగ్గరమాత్రం రాజీ లేకుండా, ముఖ్యమంత్రివర్గీయులు అన్నిటా సమాలోచనం పెట్టుబడిచ్చారు.

(2) ఈ కుదిరిన ఒప్పందాన్ని విఫలపరచి, ఆ వైఫల్యత ఉద్భృతం కావడానికి ముఖ్యమంత్రి వర్గీయులు మూలకారకులౌతున్నారు.

— కొరవ 7-వ పేజీలో.

మంత్రివర్గ విస్తరణను ఫ్రంటు నాయకుడైన శ్రీ బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి గారలే వద్దన్నారని, వారి అభిప్రాయాల ఆధారంగానే ప్రధాని తన తీర్పునిచ్చారని, మంత్రివర్గానికిచెందిన ఒక శాసన సభ్యుడు చెప్పాడట. ఈ విషయం కాంగ్రెస్ అధ్యక్షునిద్వారానే వెల్లడైనట్లు గూడా అంటారు. ఇది ఎంతవరకు నమ్మతగివుంటుందో తెలియదు.

★★★

ఎన్నిక సంఘంలోని సభ్యత్వాన్ని భర్తీచేయుటకు రాష్ట్రకాంగ్రెస్ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా యూనిటీఫ్రంటువారు రిక్విజిషన్ పంపనున్నట్లు తెలుస్తున్నది. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడో రేపో జిల్లాలసంచారం బయలుదేరబోతున్నారు.

# జిల్లా కమ్యూనిస్టుపార్టీపై మాజీసభ్యుని దావా!

:x:

## తాను రాజీనామాయివ్వగా పార్టీనుండి బహిష్కరించినట్లు ప్రకటించినందుకు నష్టపరిహారం కోరుతూ

తాను పార్టీ సభ్యత్వానికి మరి మూడ్గురితో పాటు రాజీనామా యివ్వగా, వారి రాజీనామాలనుమాత్రం అంగీకరిస్తూ, తననుమాత్రం పార్టీనుండి బహిష్కరించినట్లు నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బస్వారెడ్డి శంకరయ్య తెలియజేశారని, దీనివల్ల తన గౌరవ ప్రతిష్ఠలకు హానికలిగిందని, కావున రూ 100 లు నష్టపరిహారము దాఖలుచేయ కోరుతూ శ్రీ బస్వారెడ్డి శంకరయ్యద్వారా జిల్లా కమ్యూనిస్టుపార్టీపై శ్రీ ఆదూరి పద్మనాభం గూడూరు మునిసిఫ్ కోర్టులో దావా దాఖలుచేసినట్లు తెలుస్తున్నది.

తాను 14-3-60 తేది రాజీనామాలేఖ పంపానని, వారంరోజులలోగా ఏ జవాబు తనకు రానికారణంలో తన రాజీనామా అంగీకరించబడినట్లు భావిస్తాననిగూడా అందులో తెల్పినట్లు శ్రీ పద్మనాభం వుదహరించారు.

ప్రతివాది కోర్టుహాజరుకు 3-6-61 కి వాయిదా వేయబడివున్నది. వాదితరఫుగా శ్రీ పి. శ్రీరంగారావుగారు దావాను దాఖలు చేశారు.

—మా. గూ. వి.

1-4-61 తేది నుండి "నిర్మల"

కాఫీపొడి - కాఫీగింజలు

తూకముల మార్పు

| రేట్ల వివరం : | | రూ. న.పై. |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రాములు | 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రాములు | 3—00 |
| హొటలు కాఫీపొడి | 400 గ్రాములు | 2—75 |

ప్యాకింగు 4 సైజులలో దొరుకును.

400 గ్రాములు, 200 గ్రాములు, 100 గ్రాములు, 50 గ్రాములు

— కాఫీగింజలు —

| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | 5—40 |
| " "A" బద్ద " | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

పై ధరలపైన సేల్సుటాక్సు వేయబడదు

వ్యాపారస్తులకు మంచి కమీషన్ యివ్వబడును

గ్రాములు : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# ఇదీ లోకవృత్తం

లోకసంచారి

- అటు అంతరిక్షానికీ - ఇటు అంతరంగంలోకి మానవప్రవేశం తక్షణ కర్తవ్యాలైనవి
- మనసీమ యితరుల ప్రచారవేదిక కారాదు
- ప్రపంచ మరామత్‌సంస్థను సృష్టించవలెను
- గాల్‌బ్రేత్ సిద్ధాంతం విశిష్టమైనది
- కాస్ట్రోను దెబ్బగొట్టాలని అమెరికా సంకల్పం

భూమి గుండ్రంగావున్నదని గాగ్రేరిన్ గగరిన్ తెలుసుకున్నాడు. ఇంకా ఆ విషయంలో సంశయం ఎవరికైనావుంటే స్వయంగా దాని సత్యాసత్యములను పరిశీలించ వచ్చును. నేడు గగరిన్ భాయికి సాధ్యమైనది రేపు వెంకటయ్య మహాశయునికి సాధ్య మవుతుంది.

ఇక చంద్రమండలంలోకీ ఇతర గ్రహాల మీదికి వెళ్లడమే కర్తవ్యం. అంతరిక్షం ఎంత అందుబాటులోకి వచ్చేసిందో చూడండి.

ఐతే అంతరంగంలోకి ప్రయాణించి మానవుడు ఆత్మశోధన చేసుకోవడం అత్యవసరమైనది. అటు అంతరిక్షానికి—ఇటు అంతరంగంలోకి ప్రవేశించడం తక్షణ కర్తవ్యాలైనవి.

ఒక్క గ్రహం మనచేతికిచిక్కి ఇన్నిపాట్లు పడుతున్నదే, గ్రహకూటం మనకు లభ్యమైతే ఇక శాంతి అనేది మానవకోటికి లభ్యమవుతుందా? అవుతుంది—అంతరంగం వశమైతే.

ప్రాణాన్ని సృష్టించే పరిశోధనకూడా జరుగుతున్నదట. అది మరిన్ని సమస్యలను తెచ్చిపెడుతుంది. ప్రాణంతో లోకంలోకి వచ్చే వారి సంఖ్యతో సతమతమై పోతున్నాము. భూమికి వీరు భారమైపోతున్నారు. ఆహార, ఆరోగ్య సౌకర్యాలెక్కడైనరోజ్డీ వీరు త్వరగా తరలరుకూడాను. జనసంఖ్యాశాస్త్రజ్ఞులకు ఏమీ తోచడంలేదు.

దీనికితోడు మనం ప్రాణంపోసి జనాన్ని సృష్టిస్తే, ఈ 'విశ్వామిత్రసృష్టి' వలన ఎన్ని దుష్పరిణామాలు కలుగుతవో తెలియదు. ఇప్పటికే, ప్రాణంతోవచ్చిన మనిషి మానసాన్ని పరిపూర్ణంగా వశపరచుకునే విద్యలన్నీ సిద్ధంగావున్నవి. ఇక, రేపు, మనమే ప్రాణులను సృష్టించేపద్ధతిలో మన సంకల్పానుసారం వారి యావజ్జీవం జరిగేట్లుండవచ్చును. పరమ దుర్మార్గులచేతిలోకి ఈ మహాతంత్రంపోతే, లోకంతీరు ఆనాడెట్లావుంటుందో?


ఈ ప్రపంచాన్ని ఒకవిధంగాగాక మరొక విధంగా త్రిప్పితే అది పూర్తిగా మరమ్మత్ ఐపోతుందని ప్రతివాది భయంకరులైన శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఇది కేవలం భ్రమ. ఎటు త్రిప్పినా చిక్కే. త్రిప్పడమే సమస్య ఉత్పన్నంకావడానికి ఆరంభం. మనుషులు సహజంగా తిరిగే విధానం క్షేమకరం. అది 'అంతరంగ' విధానమని మా విజ్ఞప్తి.

• • •

ఆ మనిషిని చూశారా? ఇప్పుడీమనిషిని చూడండి. వాడు అంతరిక్షపు మనిషి, వీడు అంతర్గాంపు మనిషి. కోటి మానవులను ప్రోత్సహించలపెట్టి వారిని అంతర్గా ...

సేయించడంలో ఇతడు మహానిపుణుడు. జాతికిరాతకులలోసం ఇతడు నిషం ప్రయోగించాడు. ఇతడు కొలికేనన్నా స్వయంగా చేసేవాడేమో కూడాను. యూదులను వీడు హింసించెను గనుక ఇజ్రయిల్ ఏజంట్లు అర్జెంటీనాలో వీనినిపట్టి, తెచ్చినారు. ఇజ్రయిల్ ప్రభుత్వం వీనిని దండించబోతున్నది. (ఈతండ్రులచ్చయ్యె లోపుగా దండన ప్రకటితమవుతుందేమో!)

అర్జెంటీనాలో వీనినిపట్టడం చట్ట విరుద్ధమట. కరుపుమండినజనం చట్టాలను, గిట్టాలను లక్ష్యపెట్టరు. కమజాతిపై అత్యాచారంచేసిన దుర్మార్గుడు దొరికితే, చట్ట ప్రకారం దొరికించుకోలేదంటే, ఎవడూ వదిలేది?



ఏప్రిల్ 1వ తేదిన ఇండియా వైమానికదళం తన 28వ వార్షికోత్స వమును జరుపుకున్నది. కాన్పూరు వైమానికదళ ఆశ్రయంవద్ద ఒక విమానం యింజనను టెక్నీషియన్లు పరిశుభ్రపరచడం, ఈ చిత్రంలో చూడవచ్చును.

మనకిక్కడ చర్చనీయాంశం విశ్వాసబుద్ధి. ఇటువంటిమనిషీ వున్నాడు. ఇదొకరకం.

• • •

మహాత్మ మానవులకోసం రకరకాల వారున్నారు. మంచికనిదైనా కాముకిస్తే అది మంచిదవుతుంది. ఇంకొకరుచేస్తే అది చచ్చుకని అవుతుంది. ఇదొకరకం.

ఇంకొరకం జనం తనమతం లేక రాజకీయం కోసం ఎదటివారిమీద అబద్ధాలు కల్పించి ప్రచారంచేసినా దోషంలేదు. అట్లా చేసి, చేసీ, అభరుకు అవాస్తవిక ప్రపంచంలో పడి శ్లేష్మంలోపడిన ఈగవలె కొట్టుకుంటారు.

ఇటువంటి ప్రపంచాన్ని మరమ్మతు చేయడం ఈ తరం, ముందుతరాలవారి కర్తవ్యం. ఎట్లానిర్వహిస్తారో ఈ కర్తవ్యాన్ని వీరు?

• • •

మ్రుష్చోవ్ వచ్చినది ఐసన్‌హోవర్ కలదో సరిగా (ఇంతవరకు) తెలియడంలేదు. అదెటు పోయినాగానీ మనం ఇటువంటివారి విషయంలో ఒక్క సంగతిలో జాగ్రత్తగా వుండవలెను.

నేడు కుష్చోవ్‌వచ్చిపోతే ఇంకొక జాన్ స్మిత్ అమెరికానుంచి వస్తాడు. ఇరిడి ప్రచారంలో అమెరికాను తనదేశంమించు తున్నట్లు చెలితే, రష్యాను అమెరికా ఇంకో విధంగా మించుతున్నదని అతడనగలడు.

మనది తటస్థదేశం. ఈగడ్డమీద తమతమ మంచిని యెవరైనా చెప్పుకోనీయండి కాని 'ఆత్మస్తుతి పరనిందగలవానికీ, అదిలేనివాడూ ఒకటేరకమైన సత్కారమా?' అనే దశవు పనికిరాదు.

మన అతిథులకు సత్కారాలు గొప్పగా జరగవలసిందేగాని, ఈసీమ తమ ప్రచార వేదికకారాదు. లేకుంటే మన తాటస్థ్యం మన కంటె యితరులకే యెక్కువ ఉపయోగం అవుతుంది.

• • •

—కొరవ 12-వ పేజీలో.

## ఈ వారంలో మన దేశం

### పార్లమెంటు

పార్లమెంటు సభలు సమాప్తం కానున్న సమయంలో దేశరక్షణశాఖ పద్దులమీద జరిగిన చర్చలు అందరిదృష్టిని ఆకర్షించాయి. పార్లమెంటుచర్చలకు పదును పెట్టింది ఆచార్య కృపలానీ. దేశంలో నియంతృత్వస్థాపనకై రక్షణశాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్ తన యిచ్చవచ్చినట్లు సైన్యంలో ప్రమోషన్లు జరిపారనేది కృపలానీ ముఖ్యారోపణ. కృపలానీప్రసంగంతో లోక్‌సభలో ఉద్రిక్తవాతావరణం ఏర్పడింది. ఈవివాదం గత నాలుగేండ్లుగా వుంటున్నది. సైన్యంలో ప్రమోషన్లపద్ధతికి నిరసనగా తాను రాజీనామా చేస్తానని మన సైన్యాధ్యక్షుడు జనరల్ తిమ్మయ్య ప్రధాని శ్రీ నెహ్రూవద్దకు వెళ్ళినప్పటినుండి యీ వివాదం అప్పుడప్పుడూ చెలరేగుతూనేవుంది. దీనివల్లమన సైన్యంలో అసంతృప్తి వ్యాపించినదివాస్తవమైనప్పటికీ, సైన్యం రాజకీయాలకు ఆలవాలంగావడంమాత్రం అవాంఛనీయమైన విషయం. కృపలానీ అభియోగాలకు రక్షణశాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్, వారి సహజధోరణిలోగాకుండా, హుందాగా నిదానంగా సమాధానమిచ్చారను, తనపార్టీసభ్యుల మాన్యతమోరాముల సహ దిగని సైన్యంలో ప్రమోషన్ల విషయమై ఒక సమగ్ర నివేదిక పరిగణ సేయించాలన్న కృపలానీ కోర్కెను ప్రధాని శ్రీ నెహ్రూ అంగీకరించలేదుగదా దీనిని విశ్వాసరాహిత్యంగా తీసుకొని చేతనైతే తనను అధికారంనుండి తొలగించవచ్చునని ధీమాగా శ్రీ నెహ్రూ చెప్పారు. సైనికగతి నైతికాధికారులకు తెలిసిన విషయాలిట్లా లైటికి పొక్కడం దేశానికి క్షేమకరం గాదని శ్రీ కృష్ణమీనన్ సమాధానమిచ్చారు. ఈ చర్చలలో అధికపక్షము, పాలకవర్గము ఒకరొకరికి తీసిపోకే దనిపించారుగాని అసలుసమస్యకు పరిష్కారం దొరకలేదు. దేశాన్ని ప్రభుత్వం రక్షించడం విషయమై పార్లమెంటుసభ్యులు అనుర్గా కొండడంలో తప్పులేదుగాని, దేశరక్షణశాఖకు సంబంధించి యేదైనా చర్చించదలచుకుంటే

—కొరవ 12-వ పేజీలో.


## శ్రీ కాళిదాస కళానికేతన్ - గూడూరు

[వాయిద్య - గాత్ర] ద్వితీయ లలిత సంగీతపోటీలు.
మే 12, 13, 14, తేదులలో గూడూరులో జరుగును.


ప్రారంభకులు:-
పెండ్యాల నాగేశ్వరరావుగారు (ప్రముఖ సినీ సంగీతదర్శకులు)

బహుమతి ప్రదానోత్సవము:-
శ్రీ కుమారి జమున (ప్రముఖ సినీనటి)
గారిచే జరుపబడును.

దరఖాస్తులు మే 1 తేదీలోగా కార్యాలయమునకు చేరవలయును.

అధ్యక్షులు:-
శ్రీ వాకాటి రమణారెడ్డి,
మునిసిపల్ కౌన్సిలర్ - గూడూరు.

కార్యదర్శి:-
యస్. గోపీదాస,
శ్రీ కాళిదాస కళానికేతన్ - గూడూరు.



# పాఠశాలల వార్షికోత్సవాలు

## నిడిగుంటపాళెం

జిల్లాపరిషత్తు హైస్కూలు ప్రథమవార్షికోత్సవం, కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణ అధ్యక్షతన, 11 తేది వైభవోపేతంగా జరిగింది. హెడ్మాస్టరు శ్రీ యస్. సర్వేశ్వరరావు ఆహూతులకు స్వాగతమిచ్చారు. కలెక్టరు ఉపన్యసిస్తూ, విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, హైస్కూలు స్థాపనలో నిడిగుంటపాళెం గ్రామస్తులు ప్రదర్శించిన శ్రద్ధాసక్తులను ప్రశంసించిరి. శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునంగారలు విద్యాభివృద్ధికి గ్రామీణులు యింకనూ తీసుకొనవలసిన చర్యలనుగూర్చి, సమాజాభివృద్ధి కార్యక్రమాల విశిష్టతనుగూర్చి ప్రసంగించిరి. వెంకటాచలం సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారు పాఠశాల పత్రికను ఆవిష్కరిస్తూ, హైస్కూలు అభ్యున్నతిలో గ్రామస్తుల, హెడ్మాస్టరుగారి కృషిని శ్లాఘించిరి.

వైజ్ఞానిక, క్రీడాపోటీలలో గెలుపొందిన వారికి పరిషత్తు ఛైర్మన్ శ్రీ ఎన్. వెంచు రామానాయుడుగారు బహుమతులు పంచిరి. నాటిక పోటీలలో ఉత్తమనటులుగా నిర్ణయింపబడిన వారికి శ్రీ మోపూరు రామరెడ్డి బహుమతి ప్రదానం గావించిరి.

కుమారి బి. రాజేశ్వరి నృత్యం; రాడీ మల్లన్న, బంగారు సంకెళ్ళు, మాయాఫకీర్ నాటికలు కార్యక్రమానికి పరిపూర్ణతనుగూర్చినవి. —సి. వి.

## మహమ్మదాపురం

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి సోదరుల మహోదారత్వంతో, అనువైన ఆదరణ సౌకర్యాలతో ఆశ్రమ వాతావరణ ప్రదేశంలో అందమైన స్వంతభవనాలను నిర్మించుకుంటూ, హాస్టలుస్థాపనను ఆలోచించుకుంటూ, ఉపాధ్యాయుల గృహవసతిని సంకల్పించుకుంటూన్న వర్ధమాన విద్యాసంస్థ శ్రీ దొడ్ల శేషారెడ్డి మెమోరియల్ హైస్కూలు మొదటి వార్షికోత్సవం, 13 తేది, పరిషదధిపతి శ్రీ నెలమోలు వెంచురామానాయుడు గారి సమాదరంతో వుత్సాహంగా జరిగింది.

పాఠశాల నివేదికను ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. హనుమంతరావు ఎం. ఏ. చదువుతూ, అన్నిరంగాలలో యీ హైస్కూలు శీఘ్రపురోగతికి శ్రీ దొడ్ల వెంచురామరెడ్డి, సుబ్బారెడ్డి సోదరుల ప్రశంసార్హమైన కృషే కారణమన్నారు. హైస్కూలు వెలిసిన మొదటి సంవత్సరంలోనే భవనాలు నిర్మించుకుంటున్నందుకు; జిల్లాలో ప్రప్రథమంగా ఉపాధ్యాయులకు గృహవసతి కల్గిస్తున్నందుకు విద్యాభిమానులను శ్రీ వెంచురామానాయుడు హృదయపూర్వకంగా అభినందించారు. నవనిర్మాణసర్గ విద్యావిషయకంగా అభివృద్ధిపొందడం ఎంతో గర్వకారణమన్నారు శ్రీ ఆనం సంజీవరెడ్డి. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వెంకటరావు గారు అదక్షోన్నత

పాఠశాల, కేరళలో మాయ్యార్ వెంకటరెడ్డి స్కూలు నాగలదకే ఆకాంక్షను వెలిబుచ్చారు.

సంగీత, సాహిత్య, నృత్య, నాటక, చిత్రలేఖనాల్లో పోటీలు, బహుమతుల పంపకం జరిగాయి. ఈ సందర్భంలో విజ్ఞాన వస్తు ప్రదర్శనంకూడా ఏర్పాటు చేయబడింది. హెడ్మాస్టరు ధన్యవాదములతో వార్షికోత్సవం విజయవంతంగా ముగిసింది.

—బత్తెం వెంకురెడ్డి.

## కుల్లూరు

శ్రీ చీర్ల సింగరయ్యశెట్టి హైస్కూలు వార్షికోత్సవం 9 తేది, కలువాయి డాక్టరు శ్రీ మహమ్మద్ సత్తర్ హుసేన్ అధ్యక్షతనజరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. కోదండరామయ్య, సారస్వతసంఘ కార్యదర్శి శ్రీ యం. రామలింగేశ్వరప్రభు తమ నివేదికలు సమర్పించారు. వి. ఆర్. కాలేజి ఆంధ్రభాషోపన్యాసకులు, ప్రౌఢకవులు శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి భావ, కవిత్వములను గూర్చి చక్కగ వుపన్యసించారు. శ్రీ వల్లా ధర్మారెడ్డిగారుకూడ సారస్వతమునుగూర్చి తెలిపారు. ప్రదర్శనలనంతరం బహుమతుల పంపకం జరిగింది. —టి. వి.

## చంద్రశేఖరాపురం

మాధ్యమిక పాఠశాల తృతీయ వార్షికోత్సవం శ్రీ బి. రామసుబ్బారెడ్డిగారి అధ్యక్షతన 12 తేది జరిగింది. హెడ్మాస్టరు శ్రీ టి. వి. రామయ్య వార్షిక నివేదిక చదివారు, శ్రీ కె. అంకబాబు కార్యదర్శి నివేదిక సమర్పించారు. శాసనసభ్యుడు శ్రీ మాలాసాహెబు, కెలిగండ్లసమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి, బి డి. ఓ. శ్రీ శంకరయ్య, శ్రీ వి. యల్. నారాయణరావు, బి కోటయ్య గారలు వుపన్యసించారు. పేదరైతు, కృష్ణ-కర్ణ సంవాద నాటికలను చిన్నపిల్లలు ముచ్చటగా ప్రదర్శించారు.

—కె. వెంకయ్య.

—కొరవ 11-వ పేజీలో.



ఢిల్లీరాజఘాట్‌లోని గాంధీజీ సమాధినిర్మాణం ప్రారంభమై, ప్రథమ దశ వచ్చేసంవత్సరం పూర్తికానున్నది. మెరుగుపెట్టిన నల్లరాతితో సమాధినిర్మాణం జరుగుతుంది. సమాధికిపోయే మార్గంలో నిర్మింపబడుతున్న నాలుగు ఆర్చిలలో ఒకదానివద్ద పనిజరుగుతుండడం చిత్రంలో చూడవచ్చు. చిత్రంలో వెనుకకనుపించేదే బాపూజీసమాధి.

సమితులు : సమాజసేవ

# బాలిరెడ్డిపాళెం, కావలి ఎన్నికల సంరంభం

బాలిరెడ్డిపాళెం, కావలి పంచాయతీసమితుల ఎన్నికలు చాలతీవ్రంగా వున్నవి. బాలిరెడ్డిపాళెం సమితిలో ఆప్షన్ రేపు (22 తేది). అధ్యక్ష వుపాధ్యక్షుల ఎన్నిక 5-5-61 తేది జరుగవలసివున్నది.

బాలిరెడ్డిపాళెంలో జిల్లాపరిషత్తు వుపాధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, వాకాడు శ్రీ కోటంరెడ్డి రాజారాంరెడ్డిగారలు పోటీపడుతున్నారు. ఇందులో శ్రీ చంద్రశేఖరరెడ్డి కాంగ్రెసు, శ్రీ రాజారాంరెడ్డి స్వతంత్రపార్టీ. రాజారాంరెడ్డికి స్వతంత్రపార్టీ నాయకులైన శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి వర్గీయుల బలమేగాదు, జిల్లాలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వ్యతిరేక కాంగ్రెస్‌వర్గ సానుభూతి సహాయాలుగూడా వుంటవి. అందువల్ల యీపోటీని కేవలం కాంగ్రెస్, స్వతంత్రపార్టీలమధ్య పోటీ అనడంకంటె, ఏ. సి. అనుకూల ప్రతికూలవర్గాల మధ్య పోటీఅనడం సముచితంగా వుంటుంది.

ఇరుపక్షాల ప్రయత్నం చాల తీవ్రంగా వున్నది. ధనం మంచినీళ్లుగా వ్యయమవుతున్నది. కార్లు, మనుషులు నిర్విరామంగా తిరుగుతున్నారు. గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శింపబడుతున్నవి. కొందరు పంచాయతీఅధ్యక్షులు ఎక్కడో సంకేతస్థలాలకు పంపబడినారనే పరస్పర ఆరోపణలు వినిపిస్తున్నవి. ఓటర్లను పంబంధించి స్థానిక స్వతంత్రపార్టీ నాయకులమాపు వా ా స్ జ నవాగరం, హైదరాబాద్ వైపులకు ప్రసరిస్తున్నది. ఈ సందర్భంలో అవునో కాదో తెలియదుగాని, ఒక స్వతంత్రపార్టీ జిల్లానాయకుడు, ఒక సమితి అధ్యక్షుడు ఆంధ్రరాజధానికి తరలిపోయారు.

శ్రీ రాజారాంరెడ్డి ఎచ్చటా పంచాయతీ అధ్యక్షుడు కాడు. అధ్యక్షపోటీకిముందు పీరు రేపు కోఆప్షన్‌లో ఎన్నిక కావలసివుంది.

— కొరవ 7-వ పేజీలో.

రెండపకారు కేసరి పైరుకు
అమోఘంగా పనిజేయు
నాగలి మార్కు
ప్యాడీ మిక్చెర్లను
వాడండి
ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ
స్టోరుహవుస్‌పేట (రేబాలవారినుండు) నెల్లూరు

